# మరోసారి గెలిపిస్తే.. మరింత అభివృద్ధి

- బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మితే మోసపోవడం ఖాయం
- ఎమ్మెల్యే హన్మంత్ షిండే
- జుక్కల్ మండలంలో విస్తృతంగా ప్రచారం
- అడుగడుగునా ఘన స్వాగతం


ఏడ్గిలో పాదయాత్ర చేస్తున్న జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే

నిజాంసాగర్, నవంబర్14: జుక్కల్ మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే హన్మంత్‌షిండే మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గుల్ల, గుల్లతండా, ఏడ్గి, ఖండేబల్లూర్, బస్వాపూర్ గ్రామాల్లో పర్యటించిన ఆయనకు చిన్న పెద్ద, తేడా లేకుండా ఘన స్వాగతం పలికారు. మహిళలు మంగళహారతులు పట్టారు. యువకులు బ్యాండు మేళాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షిండే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో 65 ఏండ్లుగా కానరాని అభివృద్ధి తాను పదేండ్లలో చేశానని అన్నారు. మరోసారి ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మితే మోసపోవడం ఖాయమని అన్నారు. పక్కన ఉన్న కర్ణాటక రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో అధికారం చేజిక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఏ హామీని అమలు చేయలేదన్నారు. పైగా తెలంగాణాలో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని నాటకం ఆడుతున్నారని తెలిపారు. మరోసారి తనను, కేసీఆర్‌ను ఆశీర్వదిస్తే పింఛన్ పెరుగుతుందని స్పష్టం చేశారు.

కార్యక్రమంలో నాయకులు నీలూ పటేల్, సాయా గౌడ్, శివానంద్, మాధవ్‌రావు దేశాయ్, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.


బస్వాపూర్‌లో ఎమ్మెల్యే షిండేకు గుర్రంతో స్వాగతం పలుకుతున్న బీఆర్ఎస్ నాయకులు

## షిండేను గెలిపించాలని ప్రచారం


మల్లూర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నిజాంసాగర్ వైస్ ఎంపీపీ మనోహర్

నిజాంసాగర్, నవంబర్14: మండలంలోని మల్లూర్ గ్రామంలో వైస్ ఎంపీపీ మనోహర్, మల్లూర్ తండాలో సీనియర్ నాయకుడు దుర్గారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ మంగళవారం ప్రచారాన్ని కొనసాగించారు. కారు గుర్తుకు ఓటు వేసి హన్మంత్‌షిండేను గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మల్లూర్ సర్పంచ్ ఖాసీం సాబ్, నాయకులు బాబూసేట్, మౌలానా, విఠల్‌రెడ్డి, బాబర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ : 253 చీరలు స్వాధీనం


పోలీసులు స్వాధీనం చేసుకున్న చీరలు

నిజాంసాగర్, నవంబర్14: నిజాంసాగర్ మండలంలోని నర్సింగ్‌రావ్‌పల్లి చౌరస్తా వద్ద అంతర్ జిల్లా సరిహద్దులో గల చెక్‌పోస్టు వద్ద ఎస్సై రాజశేఖర్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు కొనసాగిస్తున్నారు. వాహనాలను తనిఖీ చేస్తుండగా హైదరాబాద్ నుంచి బాన్సువాడకు ఓ కారులో 253 చీరలను తీసుకెళ్తుండగా పట్టుకున్నారు. వాటికి సంబంధించిన రశీదులు లేకపోవడంతో స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఆయన వెంట ఏఎస్సై రాజేశ్వర్ పోలీసు సిబ్బంది ఉన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతూ యువకుడి ఆత్మహత్య


బస్వంత్(ఫైల్)

డోంగ్లీ, నవంబర్ 14: మండలంలోని మాధన్‌హిప్పర్గ గ్రామానికి చెందిన బచావర్ బస్వంత్(30) అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్సై కృష్ణారెడ్డి మంగళవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. బస్వంత్ కొంత కాలంగా కిడ్నీల్లో రాళ్లతో బాధపడుతున్నాడు. దీంతో సోమవారం ఇంట్లో నుంచి వెళ్లిన అతడు పొలానికి వెళ్లి చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని, అతడికి కుమారుడు ఉన్నాడని ఎస్సై తెలిపారు.

## సహకార వారోత్సవాలు ప్రారంభం


జెండాను ఎగురవేస్తున్న సొసైటీ సిబ్బంది

డోంగ్లీ, నవంబర్ 14: డోంగ్లీ సహకార సంఘం ఆధ్వర్యంలో సహకార వారోత్సవాల సందర్భంగా మంగళవారం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సొసైటీ కార్యదర్శి గంగాధర్ మాట్లాడుతూ.. సొసైటీ ద్వారా రైతులకు అనేక సేవలను అందిస్తున్నామని తెలిపారు. సిబ్బంది ఈర్వంత్, ధ్రుపత్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై విజయ్‌కొండ

పిట్లం, నవంబర్ 14: ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై విజయ్‌కొండ అన్నారు. మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్ వద్ద వాహనదారులు, ప్రజలకు సైబర్ నేరాలపై మంగళవారం ఆయన అవగాహన కల్పించారు. గుర్తు తెలియని వ్యక్తులు బ్యాంకు ఖాతా, ఏటీఎం, పిన్ నంబర్ అడిగితే చెప్పవద్దని సూచించారు. వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది బాలాజీరావు, శైలేష్, మారుతి, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం


బాలల దినోత్సవంలో పాల్గొన్న పిట్లం గ్రామస్తులు

పిట్లం, నవంబర్ 14: బాలల దినోత్సవం సందర్భంగా పిట్లంలో నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చిన్నారులతో కేక్ కట్ చేయించారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి గ్రామ అధ్యక్షుడు జొన్న శ్రీనివాస్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నర్సాగౌడ్, వార్డు సభ్యులు బొడ్డ రాజు, గాండ్ల సత్యం, నరేందర్, గ్రామస్తులు సంగాగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, భానుగౌడ్, బెజుగం నర్సింహులు, బాబాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిపై సిబ్బందికి అవగాహన

పిట్లం, నవంబర్ 14: మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, పోలీసు సిబ్బందికి ఎన్నికల అధికారి బాలాజీ ఎన్నికల నియమావళిపై మంగళవారం అవగాహన కల్పించారు. పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఓటర్లకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. సమావేశంలో ఎంపీవో బ్రహ్మం, సిబ్బంది పాల్గొన్నారు.

## మధుమేహ వ్యాధి నిర్ధారణ శిబిరం



రక్తాన్ని సేకరిస్తున్న వైద్య సిబ్బంది

పిట్లం, నవంబర్ 14: మండలకేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం మధుమేహ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ పిట్లం అధ్యక్షుడు కిషన్, మాజీ అధ్యక్షుడు రమణాగౌడ్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా మధుమేహ వ్యాధి నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు. పలువురి రక్త నమూనాలను సేకరించి, రిపోర్టును అందజేశారు. లయన్స్ క్లబ్ సభ్యులు కొంతం రాజు, వేణుగోపాల్, కాశీరెడ్డి, లక్ష్మీనారాయణ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★I GOURAVENI SWARNA LAXMI D/o. KYAMA MARUTHI R/o. H.No. 6-79/44, Gangasthan2, Goopanpally, Nizamabad.T.S. Change my new Name as Kyama Swarna Laxmi W/o. Gouraveni Rajashekar
NTZ-318612

CHANGE OF NAME
★I KALLEDA ANUSHA D/o. KALLEDA GANGARAM R/o. H.No. 1-9, Challagarga, Dharpally, Nzb. T.S. Change my new name as THOKALA LASYA W/o. THOKALA BHASKAR
NTZ-318614

CHANGE OF NAME
★I, GURRAPU VENKATI S/o GURRAPU ASHANNA, H.No. 3-121 Konapur(V), Banswada (M), Kama reddy, changed My Name as KALVARALA VENKATI S/o Late: KALVARALA ASHANNA
NTZ-318661

CHANGE OF NAME
★I, GURRAPU SAVETERI, W/o GURRAPU VENKATI, H.No.3-121, Konapur(V), Banswada (M), Kamareddy, Changed My Name as KALVARALA SAVITHRI, W/o KALVARALA VENKATI.
NTZ-318661

WANTED
★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన
4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్ : 91827 77590

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.